తెలుగు దినపత్రిక

సూర్యోదయ వార్త

ప్రతి అక్షరం ప్రజల కోసం...

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి: 2 | సంచిక : 50 | సోమవారం 16.11. 2026 | పేజీలు :4 | వెల: 2

గ్యార్మీ ఉత్సవాలు మతసామరస్యానికి, ఐక్యతకు ప్రతీకలు

ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆదిల్

కొత్తగూడెం (సూర్యోదయ వార్త)

హిందూ, ముస్లింల మధ్య సోదరభావం, మతసామర స్యానికి గ్యార్మీ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తున్నాయని ఏఎండీఆర్ ఫౌండేషన్ ఆదిల్ అన్నారు. కొత్తగూడెంలోని గంగబిషన్ బస్తీ, ఫ్యూన్ బస్తీ షాదీఖానాలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక దువాలో పాల్గొని ఫాతేహాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆదిల్ మాట్లాడుతూ.. ప్రతి ఏటా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించే గ్యార్మీ ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా ఐకమత్యంతో పండుగల్లో పాల్గొనడం సమాజంలో



సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. మత సామరస్యం, శాంతి, ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రపంచమంతా సుభిక్షంగా ఉండాలని,



అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. అంతకు ముందు గ్యార్మీ షరీఫ్ పతాక కార్యక్రమంలో పాల్గొని దువా, సలాం గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ముస్లిం మైనార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అహలే సున్నత్వల్ జామాత్ ఆధ్వర్యంలో ఘనంగా గ్యార్వీ వేడుకలు

కొత్తగూడెం (సూర్యోదయ వార్త)

అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫ్యూన్ బస్తీ షాదీఖానాలో గ్యార్వీ పండుగ ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ గౌరవ చైర్మన్ ఎంఏ రజాక్, చైర్మన్ మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్, షాదీఖానా చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు కోనేరు పూర్ణ, కోనేరు సత్యనారాయణ, ఏఎండిఆర్ ఫౌండేషన్ ఆదిల్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతు గ్యార్వి వేడుకలు ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో ప్రేమ, సోదరభావం, మతసామరస్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు సహకారంతో నిధులు కేటాయించి ఫ్యూన్ బస్తీ షాదీఖానా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.జె కమిటీ వైస్ చైర్మన్ షేక్ కరీం ఖాద్రీ, అధ్యక్షుడు మహమ్మద్ యుసుఫ్, ఉపాధ్యక్షుడు షేక్ యాఖుబ్ ఖాద్రీ, షేక్ షమ్మీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సైన్ ఖాన్, కోశాధికారి సయ్యద్ యాఖుబ్ ఉద్దీన్, వర్కింగ్



ప్రెసిడెంట్ షేక్ అన్వర్ పాషా, అధికార ప్రతినిధి న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నయిం చిష్తీ, మదీన అక్తర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొత్తగూడెం ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



